మేడిపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ

మేడిపల్లి: మేడిపల్లి మండల సీనియర్స్ ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడిపల్లిలో లెల్లపాటి నర్సిహా రెడ్డి అధ్యక్షతన సోమవారం సీనియర్ పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్స్ ప్రెస్‌క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రభుత్వపరంగా పాత్రికేయులకు అందాల్సిన పథకాలపై జిల్లా, రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో రూ.13 లక్షలు, నాచారం బాబానగర్ (పార్ట్) కాలనీలో రూ.9.5 లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పనులకు సోమవారం స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్థానిక కాలనీవాసులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



అల్వాల్: అల్వాల్ నవకళా కేంద్రం సమీపంలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఏఈ వరుణ్, చందు, రెహమత్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్స్ నిరసన



ఉప్పల్: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్‌ను) రద్దు చేసి పాత పద్ధతినే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు డా. తిరుపతి, డాక్టర్ సత్యనారాయణ, యమునా, రాజశ్రీ, విజయకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



అసంపూర్తిగా కల్వర్టు పనులు

సమస్యలకు పరిష్కారమేది ?

నత్తనడకన అభివృద్ధి పనులు • తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు

రామంతాపూర్ పరిధిలోని వివిధ బస్తీల్లో కాలనీలో నెలకొన్న పలు సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను ప్రతి సోమవారం జీహెచ్‌ఎంసీ జల మండలిలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పరిష్కారం కావడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులైన పట్టించుకుని సత్వరమే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంక్షేమ సంఘం నేతలు కోరుతున్నారు.

– రామంతాపూర్



రోడ్డు పక్కనే పారుతున్న మురుగు

రామంతాపూర్ బైపాస్ (సర్వీస్) రోడ్డు నుంచి హెచ్‌ఎండీఏ లేఅవుట్‌కు వెళ్లేదారిలో చెత్తను ప్రాసెసింగ్ చేసి యార్డు నుంచి గత నెలరోజులుగా భూగర్భ డ్రైనేజీ మురుగు భారీగా రోడ్డుపై పొంగిపొర్లుతోంది. దీంతో ఈ రోడ్డు ద్వారా వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నెహ్రూనగర్‌లో గతుకుల రోడ్డు..

రామంతాపూర్ ప్రధాన రహదారి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న నెహ్రూనగర్ మార్కెట్ రోడ్డు నుంచి సత్యదేవుని ఆలయం వరకు ఉన్న రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు వాపోతున్నారు. వెంటనే పనులను ప్రారంభించాలని లేదంటే జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు..

రామంతాపూర్ బైపాస్ రోడ్డు కేసీఆర్‌నగర్ కమాన్ వద్ద నుంచి టీవీ కాలనీకి వెళ్లే రహదారిలో రోడ్లకు ఇరువైపులా ఇసుక, కంకర, ఇటుకలతో పాటు స్క్రాప్ దుకాణాలు అక్రమంగా వెలిశాయి. రోడ్డు మీదే వాహనాలను ఇష్టానుసారంగా నిలపడంతో ఈ రోడ్డు ద్వారా వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

వివేక్‌నగర్‌లో గత ఆరు నెలలుగా కొనసాగుతున్న కల్వర్టు పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ఇంటి నుంచి బయటకు రాలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసేలా ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా పరిష్కారం కాని సమస్యలు..



ప్రతి సోమవారం జీహెచ్‌ఎంసీ జలమండలిలో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదు. కొన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు ఆసక్తి చూపుతున్నారే.. తప్పా.. మురికివాడలను పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులైనా పట్టించుకుని సమస్యలను పరిష్కరించాలి.

– శ్రీనివాస్, ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు

తల్లిదండ్రులకు పాదపూజ



కుషాయిగూడలో పాదపూజ చేస్తున్న విద్యార్థులు

కుషాయిగూడ: మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విశ్వహిందు పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ అన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం కుషాయిగూడలోని శివాంజనేయ ఆలయంలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. వారు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే కుటుంబవ్యవస్థ, ఉమ్మడి కుటుంబ విలువలు వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ కార్యదర్శులు బుచ్చిరెడ్డి, ఆలె భాస్కర్, ఉప్పల్ ఉత్సవ సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్, తాళ్ల ఆనంద్‌గౌడ్, గణేష్‌ముదిరాజ్, గోపాల్, సోమయ్యనాయుడు, సందీప్‌యాదవ్, దేవేందర్, బాలకృష్ణ, భరత్‌కుమార్, అనిల్, పవన్, శ్రీకాంత్, వంశీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

యూజీడీ లైన్ పనులు పూర్తి చేయాలి

జలమండలి ఎండీకి వినతి

అల్వాల్: జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని సోమవారం బీజేపీ నేత పరమేష్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా యాప్రాల్ డివిజన్ రంగనాథస్వామి ఆలయం వద్ద 200 ఎంఎం డయా సీవరేజ్ ప్రధాన లైన్ల ఏర్పాటు, యాప్రాల్ శ్మశానవాటిక వెలుపల ఎస్సీ హాస్టల్ కోసం యూజీడీ లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్ సిఫార్సు లేఖను సోమవారం బీజేపీ నేత పరమేష్‌కుమార్ ఆయనకు అందజేశారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు ముమ్మరం

రామంతాపూర్: హబ్సిగూడ, రామంతాపూర్, ఉప్పల్ డివిజన్‌లోని కొన్ని బస్తీలు, కాలనీలో నెలకొన్న వినాయక మండపంలోని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన చిన్న చిన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు రామంతాపూర్ గాంధీనగర్‌లో సోమవారం నుంచి బేబీ పాండ్స్ కొలను సిద్ధమైంది. బేబీ పాండ్స్‌లో విగ్రహాలు నిమజ్జనానికి తీసుకొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సోలార్ బయో టాయిలెట్లు, క్రేన్లను ఏర్పాటు చేశారు. సోమవారం 186 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని అధికారులు ప్రకటించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కార్పొరేటర్ శ్రీవాణి అధికారులకు సూచించారు. జీహెచ్‌ఎంసీ డీఈ నాగమణి, ఏఈ మౌనిక, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

మల్కాజిగిరి: సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్‌లో నిమజ్జనం కొనసాగుతోంది. మినీ ట్యాంక్‌బండ్ భక్తులతో కిటకిటలాడింది. సుమారు 362 విగ్రహాలు నిమజ్జనం చేశామని, 6న నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశామని సర్కిల్ డీసీ జకియా సుల్తానా వివరించారు.



రామంతాపూర్‌లో ఏర్పాటు చేసిన బేబీ పాండ్



నిమజ్జనానికి గణనాథుడిని తీసుకొచ్చిన భక్తులు

చిన్నారులు వారసత్వం గురించి తెలుసుకోవాలి

ఆకట్టుకున్న కళాకృతి సంస్కృతి కార్యక్రమం

మల్లాపూర్: నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన కళాకృతి సంస్కృతి, వారసత్వ కార్యక్రమం ఆకట్టుకుంది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్ చైర్మన్ నవనీతరావు హాజరై మాట్లాడారు. దేశ సంస్కృతి, వారసత్వ కట్టడాలు చాలా గొప్పవని, నేటి తరం చిన్నారులు సంప్రదాయాలు, వారసత్వాలు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. డైరెక్టర్ నవీన్‌కుమార్, మనోహర్‌రావు, ప్రిన్సిపాల్ స్వర్ణ అక్కినేని తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో స్కూల్ చైర్మన్ నవనీతరావు

రూ. లక్షలు పలికిన గణనాథుడి లడ్డూ

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ పల్లె ప్యారడైజ్ కాలనీలోని గణనాథుడి లడ్డూ రూ.3.15 లక్షలు పలికింది. ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడిని సోమవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణనాథుడి లడ్డూను వేలం నిర్వహించగా.. పల్లె లక్ష్మీరంజన్ దక్కించుకున్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏనుగు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు రామచంద్రంగుప్తా, సెక్రటరీ వెంకట్రామిరెడ్డి, ట్రెజరర్ శ్రీకాంత్‌గుప్తా, అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నాచారంలో..

మల్లాపూర్: నాచారం, మల్లాపూర్ సహా వివిధ కాలనీల్లో గణపతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పలు కాలనీలలో లడ్డూ వేలం నిర్వహించారు. నాచారం ఓల్డ్ విలేజ్‌లో వేంకటేశ్వర భక్త సమాజం వద్ద బీజేపీ నేత కాటిపల్లి రవీందర్‌రెడ్డి రూ.1,16,000 లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు ప్రేమ్‌కుమార్, సాయిబాబా, శ్రీశైలం, దయానంద్, రాజ్‌కుమార్, శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణ రెసిడెన్సీలోని లడ్డూను దక్కించుకున్న వరలక్ష్మిరవీందర్‌రెడ్డి



పల్లె ప్యారడైజ్‌లో రూ.3.15 లక్షలకు దక్కించుకున్న పల్లె లక్ష్మీరంజన్



నాచారం ఓల్డ్ విలేజ్‌లో దక్కించుకున్న రవీందర్‌రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

మల్కాజిగిరి: నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మంత్రి భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు, విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెంకటాపురం డివిజన్ యాదమ్మనగర్‌లో బడుగు బలహీన వర్గాలు, షెడ్యూల్డ్ కులాల వారు నివసిస్తున్నారని, వారికి విద్యుత్ మీటర్లు బల్క్‌గా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని వివరించారు.



మంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

సీసీరోడ్లు నిర్మించండి

అల్వాల్: సీసీరోడ్లు నిర్మించాలని కోరుతూ న్యూ బొల్లారం కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో డీసీ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. శివనగర్, స్నేహనగర్, లక్ష్మమ్మ కాలనీలకు సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కరుణశ్రీ, శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ భవనం ఏర్పాటుపై హర్షం

గౌతంనగర్: బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఘుకిరణాచార్యులు ఆధ్వర్యంలో సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిశారు. మల్కాజిగిరిలో బ్రాహ్మణ భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

జైజై గణేశా.. జయములిమ్ము గణేశ !

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. మండపాల్లో సోమవారం అన్నదానం, ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మికత వెల్లువెత్తుతోంది. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు పూజల్లో పాల్గొంటున్నారు.

– ఉప్పల్/మల్కాజ్‌గిరి జోన్ల బృందం



కృపానంద్ అపార్ట్‌మెంట్స్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఉప్పల్ ఇందిరానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్



ప్రశాంత్‌నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



మల్లాపూర్ ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



హనుమాన్‌పేట్‌లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన



దయానంద్‌నగర్‌లో..



ఎన్టీఆర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, బీజేపీ నేతలు



ఉప్పల్ బాలాజీ ఎన్‌క్లేవ్‌లో..



చెంగిచర్ల ఆర్టీసీ కాలనీ ఫేస్- 2లో..



మౌలాలి రాక్‌హిల్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు



చెంగిచెర్ల ఎంఎల్ఆర్ కాలనీలో..

బహిరంగ ప్రకటన

ప్రజానీకానికి తెలియజేయడమైనది ఏమనగా, శ్రీ పులి మురళీ కృష్ణ, S/o. పి.నాగేశ్వరరావు, యజమానిగా సర్వే నంబర్లు 129 & 130లో ఉన్న, మొత్తం 266.66 చ.గజాలు విస్తీర్ణంలో ఉన్న, Plot No.70, అమీన్‌పూర్ గ్రామం, అమీన్‌పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న స్థలానికి సంబంధించి సంపూర్ణ హక్కు కలిగిన యజమానుడు.

నా క్లయింట్ పై పేర్కొన్న ఆస్తిని సరైన విధంగా నమోదు చేసిన రిజిస్టర్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసి, సంబంధిత S.R.O నమోదు చేయించుకున్నాడు. అయితే, పై ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్, అంటే కుమారి కలం విజయలక్ష్మిగారి పేరు మీద Doct No. 5400/1989, Date: 16-12-1989, S.R.O, సంగారెడ్డిలో నమోదు చేయబడిన అమ్మకపు ఒప్పంద పత్రం 04-07-2025 తేదీన, నా క్లయింట్ మెడిపల్లి Xerox షాపు నుండి తన Pocharam లో ఇల్లు వైపు ప్రయాణిస్తున్నప్పుడు తప్పిపోయినది. చాలా అన్వేషణ చేసినా పత్రం తిరిగి లభించలేదు. ఈ డాక్యుమెంట్ కొరవడిన దృష్ట్యా, నా క్లయింట్ సంబంధిత అధికారుల వద్ద నకలీ ప్రతిని పొందుటకు కావలసిన న్యాయ ప్రక్రియ ప్రారంభించారు. అందువల్ల, పై డాక్యుమెంట్‌ను తప్పిపోయినది గా మరియు చట్టపరంగా అప్రామాణికముగా పరిగణించాలి. ఏ వ్యక్తి లేదా సంస్థ, పై పేర్కొన్న నష్టపోయిన లింక్ డాక్యుమెంటును తన వద్ద ఉంచుకున్నా లేదా దానిని ఎలాంటి లావాదేవీ, క్లెయిమ్ లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించడానికి యత్నించినా, వారు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నట్లుగా పరిగణించబడతారు. అలాంటి చర్యలు మా క్లయింట్‌పై చట్టబద్ధంగా బాధ్యత కలిగించేవిగా ఉండవు. పై నష్టపోయిన డాక్యుమెంట్ ఎవరి వద్ద అయినా ఉన్నట్లయితే, ఈ ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోపు దయచేసి ఈ క్రింది సంతకం చేసిన వ్యక్తికి తిరిగి ఇవ్వగలరు.

Sd/- Gaddam, Madhuri, Advocate
H.No. 8-30/S/32, Surya Hills,
Rajasekhar Colony, Boduppal -500039
తేదీ: 01-09-2025